

పది పరీక్ష కేంద్రాల దగ్గర అప్రమత్తంగా ఉండాలి

మహబూబ్ నగర్ : పది పరీక్ష కేంద్రాల దగ్గర పోలీస్ సిబ్బంది అప్ర మతంగా ఉండాలని జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు. గురువారం పట్టణంలోని మాడ్రన్, షాషాబ్ గుట్ట హై స్కూల్ పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్షలు జరుగు విధానాన్ని అక్కడ ఉన్న అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ బందోబస్తును తనిఖీ చేసి భద్రతాపరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాల దగ్గర ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. పరీక్షా కేంద్రాల్లోనికి సెల్ ఫోన్లను అనుమతించరాదని, ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రం చుట్టూ 100 మీటర్ల వరకు ఎవరిని లోపలికి రానియ్యకుండ విధులు నిర్వర్తించాలని, పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఎవరు గుంపులు గుంపులుగా ఉండరాదని ఎస్పీ తెలిపారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
శుక్రవారం 7 ఏప్రిల్ 2023

పిడుగుపడి ఎద్దు మృత్యువాత

నవతెలంగాణ -బల్మూరు

పిడుగు పడి ఎద్దు మృత్యువాత ఘటన బల్మూరు మండల పరిధిలోని రామాజీ పల్లిలో గురువారం చోటుచేసుకున్నది. రైతు వెంకటయ్య గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం ఉదయం వ్యవసాయ పనులు ముగించి తన వ్యవసాయ పొలంలోని చెట్టుకు రెండు ఎద్దులను కట్టేసి ఇంటికి వచ్చినట్లు తెలిపారు. మధ్యాహ్నం సమయంలో విపరీతమైన ఈదురు గాలులు ఉరుములు మెరుపుల వర్షం వచ్చింది. ఆ సమయంలో పిడుగు పడి ఎద్దు చనిపోయినట్లు రైతు తెలిపారు. కాడెద్దు విలువ సుమారు రూ. 60,000 ఉంటుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు కోరారు.

విత్తన సబ్సిడీల్లేవ్

పాలమూరులో విత్తన బాండాగారం ఏర్పాటు చేసి నాణ్యమైన విత్తనాలు అందజేస్తామన్నారు. వ్యవసాయ రంగానికి చేయూతనివ్వడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.వచ్చే ఖరీఫ్‌కు విత్తన సబ్సిడీలు తొలగించడమే గాక బిజి-2 హైబ్రీడ్ పత్తి విత్తనాల ధరలు ప్యాకెట్ రూ.43లకు పెంచింది. ఇప్పటికే గిట్టుబాటు కాని సాగు వల్ల రైతులు నష్టాల్లో ఉంటే రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు ఇస్తున్నామన్న పేరుతో సబ్సిడీలు ఎత్తేయడంతో రైతులు, రైతు సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

- విత్తన ధరలు పెంచుతున్న కంపెనీలు
- కమర్శియల్ పేరుతో కంపెనీల ఇష్టారాజ్యం
- బీజీ-2 పత్తికి ప్యాకెట్ ధర రూ. 40లు పెంపు
- రైతు బందు చూపి సబ్సిడీలు రద్దు చేస్తున్న పాలకులు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో కమర్శియల్ పంటల సాగు ఈ మద్యకాలంలో పెరిగింది. పత్తి, ఆముదం, వేరుశనగ వాణిజ్య పంటలని వీటికి ఇచ్చే సబ్సిడీని పూర్తిగా రద్దు చేసింది. దీనికి తోడు కాటన్, సీడ్ పత్తి ప్యాకెట్ ధర రూ. 43లకు పెంచింది.పంట సాగు కోసం ఏడాదికి ఎకరాకు రూ. 10 లు ఇస్తున్నామని చెబుతూ...ఎరువులు, విత్తనాలు, స్ప్రింకర్లు, డ్రిప్ ఇరిగేష పరికరాలు, యంత్ర పరికరాలు తదితర అనేక వస్తువులకు ఇచ్చే సబ్సిడీలను పూర్తిగా ఎత్తేసింది. ఉమ్మడి జిల్లాలో ఏటా ఖరీఫ్‌లో ఐదు లక్షల ఎకరాలలో పత్తి పంట సాగవుతోంది.మరో 70 వేల ఎకరాలలో సీడ్ పత్తిని సాగు చేస్తారు.వేరుశనగ యాసంగిలో 3.45 లక్షల ఎకరాలు సాగువుతోంది. పత్తి విత్తనాలు ఉమ్మడి జిల్లాలో సుమారు 8 లక్షల ప్యాకెట్లు అవసరం ఉంటుంది. ఒకో ప్యాకెట్‌కు గత ఏడాది రూ. 810 ఉండేది. ఇప్పుడు ప్యాకెట్‌పై రూ. 43లు పెంచింది. దీంతో ఉమ్మడి జిల్లాలో3.44 కోట్ల మేరభారం పడుతోందని రైతులు తెలిపారు. పత్తి రైతులు దిగుబడులు లేక దివాల తీస్తుంటే సబ్సీడీలు తీసేసి విత్తన ధరలు పెంచితే నష్టాల్లో కూరుకపోయే అవకాశాలు ఉన్నాయని రైతు సంఘం నాయకులు తెలిపారు.



పత్తిలో అధికంగా బిజి-2కు చెందిన మహికో, తులసి, రాసి, పత్తిసీడు, నూజివీడు, అధిర వంటి రకాల పత్తి విత్తనాలు ఉన్నాయి. ఇవి పూర్తిగా కమర్శియల్ చేసినందున వీటికి సబ్సిడీలు ఎత్తేశారు. దీనికి రైతు బందు ఇస్తున్నామన్న కారణం చూయిస్తున్నారు. తెలంగాణ కార్పోరేషన్ ద్వారా వచ్చే విత్తనాలను సరఫరా చేయాల్సి ఉంది. అయితే ధరల విషయంలో కార్పోరేషన్ ఎటువంటి నియంత్రణ చేయడం లేదు. పత్తి సీడ్ ప్రొడక్షన్ గద్వాలలో ఉంది. ప్రయివేటు కంపెనీ కావడం చేత ధరలు ఇష్టాను సారం పెంచి రైతుల నడ్డి విరుస్తున్నారు.

సబ్సిడీలకు రైతు బందుకు ముడిపెట్టరాదు.

కమర్శియల్ పేరుతో పత్తి విత్తనాలకు సబ్సిడీలను తీసేశారు. అది సరికాదు. ముఖ్యంగా ఈ సారి ధర ప్యాకెట్‌కు రూ.43 పెంచారు. ఇప్పటికే రైతులు పత్తి విషయంలో దిగుబడులు లేక ఇబ్బందులు పడతున్నారు. అందుకే ధరలు తగ్గించి విత్తనాలను సబ్సిడీకి అందజేయాలని కోరుతున్నాం. సబ్సిడీలకు రైతు బందుకు ముడిపెట్టరాదు.

బాల్‌రెడ్డి,
రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, నాగర్‌కర్నూల్

విత్తన సరఫరా వ్యవసాయ శాఖకు సంబంధం లేదు

విత్తన సరఫరా కేవలంగా తెలంగాణ విత్తన కార్పోరేషన్ చూసుకుంటుంది. ముఖ్యంగా వ్యవసాయ శాఖకు సంబంధం లేదు. ముఖ్యంగ పత్తి వంటివి కమర్శియల్ కిందకు వస్తాయి. వీటిని గద్వాలలో సీడ్ ప్రోడక్షన్ వారు ఉత్పత్తి చేస్తారు. రైతు బందు ఇవ్వడం వల్ల విత్తన సబ్సిడీలు తీసేశారు. జీనుగ విత్తనాలు మాత్రం 50 శాతం సబ్సిడీతో సరఫరా చేస్తున్నాం.

వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి

కాంగ్రెస్ పార్టీకే ప్రజల కష్టాలు తెలుసు : జీఎంఆర్



నవతెలంగాణ - మహబూబ్ నగర్

ప్రజల కష్టాలు ఒక్క కాంగ్రెస్ పార్టీకి తెలుసని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి అన్నారు. హత్ సే హత్ జోడో కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్ రూరల్ మండలంలోని పోతనపల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లు నరసింహారెడ్డి అధ్యక్షతన గురువారం ఇంటింటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటి ప్రచారంలో ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సమస్యలు పట్టించుకోకుండా రాజకీయ బల ప్రదర్శనలు చేస్తున్నాయని వారు ఆరోపించారు. ధరలు పెరిగిన రాష్ట్రంలో ప్రజల కష్టాలు పట్టించు కోకుండా ఇరుపాటీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తున్నారని వారు అన్నారు. అప్పుడైనా ఎప్పుడైనా ప్రజల పక్షాన ప్రజల కోసం పనిచేసేది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని బలపరచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి సంజీవ్ ముదిరాజు, వినోద్ కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, మీడియా సెల్ కన్వీనర్ బెనహర్ , ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సాయి బాబా, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజ్ కాద్రి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు వసంత, తాహెర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, బాలయ్య , యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్, కోట కదరా ఎంపీటీసీ నాగులంబావి మణమ్మ, పోతనపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మాధవ రెడ్డి, మాజీ సర్పంచ్ గోవింద్, సత్తయ్య, మైబు తదితరులు ఉన్నారు.

కార్మికుల హక్కుల కొరకు పోరాడిన వ్యక్తి బీటీ రణదీవ్

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కార్మికుల హక్కుల కొరకు వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడిన వ్యక్తి రణదీవ్ అని తెలంగాణ వ్యవసాయ,కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్, సిఐటియు జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్ అన్నారు. గురువారం ఆగ్రాలోని తాజ్ మహల్ లో బీటీఆర్ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ కార్మిక హక్కుల కోసం అనేక పోరాటాలు చేసిన వ్యక్తి బీటీ ఆర్ లని కొని యాడారు.నాడు కార్మికుల కొరకు పోరాడి సాధించుకున్న . ఎనిమిది గంటల పనిదినాలను సాధించుకుంటే నేడు మోడీ ప్రభుత్వం ఎనిమిది గంటలకు పెంచి కార్మికుల హక్కులను కాలా రాస్తున్నారని మండిపడ్డారు. కార్మికుల సంఘాలు పెట్టుకోవడానికి ఉన్నటువంటి చట్టాలను మారుస్తూ నాలుగు కోడ్లు తీసుకురావడం జరిగిందన్నారు. కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు పుష్పలత ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి సాధన ,గ్రామపంచాయతీ జిల్లా వర్క్. వర్కర్స్ యూనియన్ కార్యదర్శి వెంకటేష్ ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు ,నాయకులు ప్రవీణ్ కుశాల్ దేవి, మహాలక్ష్మి ,భాగ్య, సిఐటియు జిల్లా నాయకులు తెలుగు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి బలానికి, ధైర్యానికి ప్రతీక

- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఆంజనేయస్వామి భక్తికి, బలానికి, ధైర్యానికి ప్రతీక అని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. హనుమంతుడు సముద్రం దాటి లంకను చేరాడని, ఆకాశమార్గంలో పయనించి సీతమ్మవారి జాడ కనిపెట్టాడని అన్నారు. ఆంజనేయ స్వామి శక్తిసామర్థ్యాలకు ప్రతిరూపమని ఆయన తెలిపారు. గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని వివిధ దేవాలయాల్లో జరిగిన వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. టిడి గుట్ట లోని కోయల్ కొండ ఎక్స్ రోడ్ వద్ద నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొని రూ.28.70 లక్షలతో నిర్మించిన మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు. బ్రాహ్మణవాడిలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో, శ్రీనివాస కాలనీలోని శ్రీ అభయ వీరాంజనేయ స్వామి దేవాలయంలో, మర్లులోని అంజనాద్రి నగర్ కాలనీలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో, మోనప్పగుట్ట లోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో గౌలి సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో మంత్రి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, వైస్ చైర్మన్ గణేష్, కౌన్సిలర్లు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జడ్చర్ల : కుల మతాలకు.. రాజకీయాలకు అతీతంగా హనుమాన్ జయంతి వేడుకలు జరుపుకుందామని ఎమ్మెల్యే డాక్టర్ సి. లక్ష్మారెడ్డి పిలుపు నిచ్చారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని జడ్చర్ల పట్టణంలోని నిమ్మబావి గడ్డ హనుమాన్ టేకిడి నుండి శుక్రవారం శోభయాత్రను నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ శ్రీరాముడు,ఆంజనేయ స్వామి కృపతో ఈ ప్రాంత ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అభిలాశించారు. సామరస్య పూర్వకంగా ప్రతి ఒక్కరు ఈ వేడుకల్లో పాల్గొనాలన్నారు.అంతకు ముందు ఆయన జిల్లా ఎస్పీ నర్సింహా, హిందూ వాహిని జిల్లా నాయకుడు రాజు గౌడ్ తో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, మున్సిపల్



చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మీ, కౌన్సిలర్లు లత, శ్రావణి , చైతన్య చౌహాన్, ఉమా శంకర్ గౌడ్, రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దానిష్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిట్టల మురళి, బీఆర్ఎస్ నాయకులు పాలాది రామ్మోహన్, టీకేఆర్, సురేందర్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ప్రత్యేక పూజలు

హనుమాన్ జయంతి సందర్భంగా జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని బాదేపల్లి పాతబజార్ హనుమాన్ దేవాలయంలో టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా నిమ్మ బావిగడ్డ హనుమాన్ దేవాలయం లో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జడ్చర్ల నియోజకవర్గ ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూర్ల వెంకటయ్య, అశోక్ యాదవ్, బుక్క వెంకటేశం, మీనాజ్, కృష్ణయ్య, కరాటే శీను, పరశువేది, మురళి, రవి నాయక్, రఘు, రాఘవేందర్, రమేష్, సునీల్, అనిల్, మల్లేష్, మురళి పాల్గొన్నారు.

ఊరుకొండ: ఊరుకొండ మండల పరిధిలోని ఊర్కొండపేట పబ్బతి ఆంజనేయస్వామి దేవస్థానం వారి అధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా దేవాలయ పాలక మండలి సభ్యులు జండా ఊపిశోభయాత్ర ప్రారంభించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు, మండల ప్రజాప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఖాళీ : మంత్రి

నవ తెలంగాణ మహబూబ్ నగర్

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్ష పార్టీలన్నీ ఖాళీ అవుతున్నాయని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కానీ, 70 ఏండ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ కానీ ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదని ఆయన విమర్శి ంచారు. సీఎం కేసీఆర్ సారధ్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని ఆయన వెల్లడించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తమ క్యాంప్ కార్యాలయంలో గురువారం రూరల్ మండలం పోతనపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్, వెంకట్రాములు, చిన్న నర్సింహులు, నర్సింహులు, కృష్ణయ్య, అంజి, శివ, చిలుక నర్సింహులు, ఆంజనేయులు, చెన్నప్ప సహా సుమారు వంద మంది యువజన నాయకులు మంత్రి సమక్షంలో భారత రాష్ట్ర సమితిలో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నూతనంగా పార్టీలోకి వచ్చిన వారిని ఇప్పటికే పార్టీలో ఉండే నాయకులు, కార్యకర్తలు కలుపుకొని పోవాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేసే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా డైరెక్టర్ ఆంజనేయులు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, నాయకులు పాండురంగారెడ్డి, రవీందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, ఖాదర్, వెంకటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



భారత కార్మికోద్యమ నాయకుడు బీటీఆర్ : సీపీఐ(ఎం)





నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కార్మిక ప్రయోజనాలే తప్ప అంతా ప్రయోజనంలో పట్ల ఆసక్తి లేని కార్మికుల నాయకుడు బీటిఆర్ అని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రాములు, సీనియర్ నాయకులు కే. గోపాల్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో బీటిఆర్ (బాలచంద్ర త్రయంబక రణదివే) 33 వ వర్ధంతి నిర్వహించారు. సందర్భంగా బిటిర్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.రాములు మాట్లాడుతూ భారత కార్మికు ఉద్యమం నిర్మాతల్లో బీటీఆర్ ఒకరు అన్నారు. సామాన్య పోరాటయోధుడైన సీపీఐ(ఎం) అగ్రనేత ఆయన అన్నారు. బ్రిటిష్ వారి కాలంలో బొంబాయిలో కార్మిక సంఘాల స్థాపించి అనేక పోరాటాలకు నాయకత్వం వహించారని గుర్తుచేశారు. భారతదేశంలో మొట్టమొదటి అఖిలభారత ట్రేడ్ యూనియన్ ఏఐటీయూసీ జాతీయ నాయకుడుగా దాని తర్వాత సీఐటీయూ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించాడన్నారు. కార్మిక ప్రయోజనాలే తప్ప సొంత ప్రయోజనాల పట్ల ఆసక్తి లేని నిస్వార్ధ నాయకుడు బీటీఆర్ అన్నారు.బీటీఆర్ గారి తండ్రి చనిపోయిన కూడా వారి అంత్యక్రియలకు వెళ్లకుండా కార్మిక పోరాటంలో ఉండి కార్మిక వర్గానికి ఆయన ఇచ్చిన ప్రాధాన్యతను నిదర్శనమన్నారు. 85 సంవత్సరాల కాలంలో అనారోగ్యంతో ఉండి కూడా పని హక్కు సమస్యల పైన వ్యాసాలు రాయటం జరిగిందన్నారు. రైల్వే కార్మికులను ఏకం చేసి ఎన్నో పోరాటాలు,సమ్మెలు నిర్వహించిన ఘనత బీటీఆర్‌కు దక్కిందన్నారు. ఆనాడు ఎన్నో త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను, హక్కులను నేటి పాలకుల కాలరాయపడుతున్నాయని మండిపడ్డారు. ప్రజలపై మరిన్ని బారాలను మోపుతుందని విమర్శించారు. ఒక పక్క కార్పొరేట్లకు ఆస్తులు ఇబ్బడి ముబ్బడిగా సాగుపడుతుంటే మరోపక్క ఆకలి పేదరికం ఆకలి చావులు రైతంగ ఆత్మహత్యలు నిరుద్యోగం రోజురోజుకీ పెరిగిపోతుందన్నారు. ఈ నేపథ్యంలో పాలకులపై ప్రజా వ్యతిరేకంగా కార్మికోద్య మాలను నిర్వహించాలన్నారు. ఒకటై ముందుకు సాగాలన్నారు. బిజెపి ప్రభుత్వం తీసుకు వస్తున్న కార్మికుల వ్యతిరేక చట్టాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. నిత్యవసర ధరల రేట్లు రోజురోజుకు విపరీతంగా పెరుగుతున్నాయని. వంట గ్యాసు డీజిల్ పెట్రోల్ ధరలు సామాన్య ప్రజలను అందుకోలేనంత ఎత్తులో ధరలు పెరిగాయి.ఈ బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమన్నారు. కార్మికుల నంత ఏకం చేసి రానున్న రోజుల్లో కార్మికుల హక్కుల కోసం పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజకుమార్, కార్తిక్, దిలీప్, సురేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : భారత కార్మిక ఉద్యమ నాయకులలో బీటీఆర్ ఒకరని సీనియర్ నాయకులు కే .గోపాల్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో హమాలి గోదాముల దగ్గర బాలచంద్ర త్రయంబక రణదివే చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.అనంతరం సిఐటియు సీనియర్ నాయకులు కే. గోపాల్ మాట్లాడుతూ భారత కార్మికు ఉద్యమం నిర్మాతల్లో ఒకరన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ అగ్రజులు బీటీఆర్ 33 వ వర్ధంతి నిర్వహించడం సంతోషమన్నారు.సిఐటియు టౌన్ నాయకులు జి రాజ్ కుమార్, హమాలి యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కృష్ణయ్య, కేశవులు, నాయకులు ఆంజనేయులు ,భగవంతుని, కేశన్న, తిరుపతయ్య, దస్తగిరి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్ష కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ

నవ తెలంగాణ- పెబ్బేరు



పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు ఎవరికి అనుమతి లేదు అని, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి పోలీసులకు సూచించారు. గురువారం పది తరగతి పరీక్షల సందర్భంగా పెబ్బేరు మండలంలోని కస్తూరిబా రెసిడెన్షియల్ హై స్కూల్ పరీక్ష కేంద్రాలను జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాల దగ్గర ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, పరీక్షా కేంద్రాల్లోనికి సెల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచి ంచారు. పరీక్షా కేంద్రం చుట్టూ 100 మీటర్ల వరకు ఎవరిని లోపలికి రాని య్యకుండ విధులు నిర్వర్తిం చాలని, పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఎవరు గుంపులు గుంపులుగా ఉండరాదని ఎస్పీ తెలిపారు. పరీక్ష కేంద్రాల దగ్గర భద్రత ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తూ పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతు న్నాయని ఎస్పీ తెలిపారు.

భీంపల్లి శ్రీకాంత్‌కు రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పాలమూరు జిల్లాకు చెందిన ప్రముఖ కవి, రచయిత, పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ కు సంస్కార భారతి వారి శ్రీ శోభకృత్ నామ సంవత్సర రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారం లభించింది. బుధవారం రాత్రి తెలంగాణ సినిమా, టీ.వీ ,రంగస్థల అభివృద్ధి సంస్థ హైదరాబాద్ సహకారంతో సంస్కర భారతి ఆధ్వర్యంలో షాద్‌నగర్ లో నిర్వహించిన కార్య క్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఉగాది పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సమాజంలో దేశభక్తిని, సంస్కృతిని పెంపొందించే లక్ష్యంతో ఏర్పడిన సంస్కార భారతి రాష్ట్ర స్థాయి కవులకు, కళాకా రులకు అవార్డులు ఇవ్వడం గొప్ప విషయమన్నారు. సందర్భంగా అవార్డు గ్రహీతలను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో ఈ సంస్కార భారతి గౌరవ అధ్యక్షులు డాక్టర్ కె.రంగనాథం సభకు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సంగీత నాటక అకాడమి శివకుమార్, సంస్కార భారతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సెంట్రల్ ఫిలిమ్ సెన్సార్ బోర్డు సభ్యులు డాక్టర్ వాడ్రేవు శివాజీ, సంస్కార భారతి రాష్ట్ర ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఫిలిమ్ సెన్సార్ బోర్డ్ సభ్యులు టీవీ.రంగయ్య, నంది అవార్డు గ్రహీత నారాయణాచారి, షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ కె.నరేందర్, మాజీ చైర్మన్ అగ్గనూరి విశ్వం, హాజిపల్లి మాజీ సర్పంచ్ సింగారం శ్రీనివాస్, వి.హెచ్.పి.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సంస్కార భారతి గౌరవ సలహాదారులు బండారు రమేష్, బీజేపీ. సీనియర్ నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, సామాజికవేత్త బెజుగం రమేష్, ఘంటసాల సంగీత కళాశాల కార్యదర్శి కె.లక్ష్మణ్, మర్రిచెట్టు సినిమా దర్శకులు డాక్టర్ దాసరి రంగ పాల్గొన్నారు.





మార్కెట్ యార్డు భవన నిర్మాణాన్ని పూర్తిచేయండి : కలెక్టర్

నవ తెలంగాణ- వనపర్తి

పట్టణ ప్రజలకు రైతులకు అనువైన స్థలంలో ఏర్పాటు చేసిన సమీకృత ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ భవన నిర్మాణ పనులు పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. గురువారం వనపర్తి లో నిర్మించిన సమీకృత ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డును జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సౌకర్యాలు తదితర వసతుల గురించి తెలుసుకున్నారు. మైనర్ పనులు పూర్తిచేసి త్వరగా ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహారెడ్డి, మార్కెటింగ్ అధికారి స్వరాన్ సింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.

పది పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి:ఎస్పీ

నవతెలంగాణ- పెబ్బేరు

10 పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని పోలీసులకు జిల్లా ఎస్పీ కే రక్షితమూర్తి సూచించారు. గురువారం పెబ్బేరు పురపాలక కేంద్రంలోని పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న కస్తూర్బా గాంధీ పాఠశాల 10 పరీక్ష కేంద్రాన్ని ఆమె సందర్శించారు.ఎలాంటి ఆటంకాలు లేకుండా పరీక్షల కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై జగదీశ్ రెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు.

ప్రారంభానికి నోచుకోని పోస్ట్ ఆఫీస్..!

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌక్ సమీపంలో గల పోస్ట్ ఆఫీస్ గతం లో సంవత్సర క్రితం శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారడంతో ఖాళీ చేసి పడగొట్టడం జరిగింది. ప్రస్తుతం సాయి ఫంక్షన్ హాల్ పక్కకు మార్చి నిర్వహించడం జరుగుతుంది. అయితే నిర్మాణ ప్రక్రియ వేగవంతం అయినా,నిర్మాణ ప్రక్రియ పూర్తి అయిన కానీ ప్రారంభించడం లేదు త్వరగా ప్రారంభించి సేవలు కొనసాగించాలని పట్టణ మరియు పరిసర గ్రామ ప్రజలు కోరుతున్నారు.



ప్రస్తుతం నిర్మాణ ప్రక్రియ పూర్తి అయినది

ఉన్నత అధికారుల నుండి మాకు ప్రారంభానికి అనుమతి రావాల్సి ఉంది ఇంకా కాంట్రాక్టర్ ఆధీనంలోకి ఉంది మాకు అప్పజెప్ప లేదు. త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం.".

బిప్రతాప్, బ్రాంచ్ పోస్ట్ మెన్ ఆత్మకూరు.

పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్



నవతెలంగాణ- వనపర్తి

విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేసే పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. గురువారం వనపర్తి పట్టణంలోని చాణిక్యహై స్కూల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని, కొత్తకోట లోని నివేదిత హై స్కూల్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల పరీక్ష పత్రాలు జవాబు పత్రాలపై భద్రత తెలుసుకున్నారు. వేసవి ఉన్నందున విద్యార్థులకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇతర వైద్య సదుపాయం అందుబాటులో ఉంచాలని పరీక్షల నిర్వహణకులను ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు తదితరులు ఉన్నారు.

కొత్తకోట :విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేసే పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. గురువారం కొత్తకోట లోని నివేదిత హై స్కూల్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల పరీక్ష పత్రాలు జవాబు పత్రాలపై భద్రత



తెలుసుకున్నారు. వేసవి ఉన్నందున విద్యార్థులకు త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇతర వైద్య సదుపాయం అందుబాటులో ఉంచాలని పరీక్షల నిర్వహణకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బాల్ రెడ్డి, ఎంఈఓ కృష్ణయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం రానుంది

నవ తెలంగాణ- కొత్తకోట

కాంగ్రెస్ పార్టీకే పూర్వ వైభవం రాబోతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారం కొత్తకోట మండలంలోని కానాయపల్లి గ్రామంలో కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరోత్తం రెడ్డి ఆధ్వర్యంలో హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు గడపగడపకు తిరుగుతూ అలాగే ఉపాధి హామీ కూలీల దగ్గరకు వెళ్లి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను, వివరించారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి గురించి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక చేపట్టబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కాటం మాట్లాడుతూ పల్లెల్లో పట్టణాల్లో ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కనిపిస్తుందన్నారు. ఈ గ్రామానికి శంకర సముద్ర రిజర్వాయర్ కాంగ్రెస్ పార్టీ వల్లే వచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఓబీసీ నాయకులు వేణుగోపాల్, శ్రీనివాస్, టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర కార్యదర్శి మహేష్, దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి రాఘవేంద్ర గౌడ్, చిన్నచింతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, కొత్తకోట



మండల సీనియర్ నాయకులు కురుమూర్తి, వనపర్తి జిల్లా ఎన్ఎస్‌యూఐ ప్రధాన కార్యదర్శి నాయిని ప్రవీణ్ కుమార్, కొత్తకోట మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చాంద్ పాషా, కొత్తకోట మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివ, కొత్తకోట మండల యూత్ కాంగ్రెస్ కార్యదర్శి జానకిరామ్, కనాయపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజు, నాయకులు గంగాధర్, కొండలు, రవి, గిరి, రాజు, మహేష్, ధర్మేందర్, మన్నెం, లక్ష్మన్న, బక్క రాములు, వడ్డే చిన్న, మద్దిలేటి, వడ్ల చారి, భాస్కర్, శివ, అచ్చాయ పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు శేఖర్, మూసపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు నగేష్ పాల్గొన్నారు.

చిన్నంబావి పోలీస్ స్టేషన్ ఎస్పీ తనిఖీ

నవ తెలంగాణ- వనపర్తి రూరల్

తనిఖీల్లో భాగంగా గురువారం నాడు చిన్నంబావి మండల పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి తనిఖీ చేశారు. పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు ఏ విధంగా దర్యాప్తు చేస్తున్నారని ఎస్సై వస్త్రం నాయక్ అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌లో రోజువారీగా నమోదవుతున్న ఫిర్యాదులు కేసుల రికార్డులను ఆమె పరిశీలించారు. స్టేషన్ లో రిసెప్షన్ ,లాకప్, మెయిన్ బ్యారేక్, టెక్నికల్ రూమ్‌లను పరిశీలించారు. బ్లూ కోర్టు సిబ్బంది వారిని 100 డయల్ కాల్ ను ఏ విధంగా పరిశీలిస్తారని వారిని అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా



ఉంచుకోవాలని ఆమె అక్కడ సిబ్బంది వారికి సూచించారు. ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం నమోదు చేసేటటువంటి రిసెప్షన్ ధైర్యం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. విధుదల పట్ల అంకితభావం కలిగి ఉండాలని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యత అని చట్టాలను ముందుగా స్వయంగా మనమే పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని ఆమె అన్నారు. అనుమానిత వ్యక్తులు ఎప్పుడు కనిపించిన వెంటనే తనిఖీ చేయాలని ఆమె సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామాలలో పట్టణాలలో ప్రజలకు ప్రజాప్రతినిధులకు పోలీస్ సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆమె తెలిపారు. అనంతరం నూతన పోలీస్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో డీఎస్పీ ఆనంద్ రెడ్డి, కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాంగం రక్షించుకుందాం రిజర్వేషన్లను కాపాడుకుందాం



నవతెలంగాణ - పాన్‌గల్

రాజ్యాంగం రక్షించుకుందాం రిజర్వేషన్లను కాపాడుకుందామని జిల్లా అధ్యక్షులు భగత్ సర్పంచ్ మంజుల తిరుపతయ్య అన్నారు. పానగల్ మండలం రేమద్దుల గ్రామంలో పూలే అంబేద్కర్ మహనీయుల సందేశ్ బైక్ యాత్ర ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక భారత సామాజిక ఉద్యమ పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత ప్రథమ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతులు ఏప్రిల్ మాసం మహనీయుల మాసం ప్రజలను చైతన్యం చేయుటకు ఏప్రిల్ 1నుంచి 30 వరకు రాజ్యాంగం రిజర్వేషన్లు ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందామన్నారు. నేడు భారత రాజ్యాంగం పెను ప్రమాదంలోకి నెట్టబడుతున్నదని తెలిపారు. ఆ రాజ్యాంగం పుణ్యాన చదువు ఆస్తి భూమి ఉద్యోగం రాజకీయ హక్కులు అనగారిన వర్గాలకు లభించాయన్నారు. అందుకే మనువాద పాలకులు నేడు రాజ్యాంగం రిజర్వేషన్లను రద్దు చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాబోయే కాలంలో రాజ్యాంగం రిజర్వేషన్లు ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం పోరాటాలు కొనసాగిస్తామన్నారు. కార్యక్రమానికి జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము పాల్గొని మద్దతిచ్చి ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు చంద్రశేఖర్ ,మల్లేష్, నరసింహ బాలకిష్టయ్య బరిగేల మల్లేష్ ,రాములు, శేఖర్, బీరమావులు ,లక్ష్మణ్, భాస్కర్ ,ఆనంద్ కుమార్ ,చింతకుంట ,ఉదయ్ , రాము తదితరులు పాల్గొన్నారు

రాజకీయ క్రీడగా మారిన పేపర్ లీకేజీలు : సిపిఐ

ఆత్మకూరు : రాజకీయ క్రీడగా మారిన పేపర్ లీకేజీలు జరుగుతున్నాయని ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి కే సూర్యం. అన్నారు. అమరచింత పట్టణంలో గురువారం మార్క్స్ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 10వ తరగతి పరీక్ష పత్రాలు మొన్నటి టీఎస్పీఎస్సీ పరీక్ష పత్రాల లీకేజీ బిజెపి టీఆర్ఎస్ రాజకీయ క్రీడగా మారి లక్షలాది మంది విద్యార్థులను నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమైనదని అన్నారు. లీకేజీలకు ప్రధాన సూత్రధారులు, పాత్రధారులు ఎవరో నిగ్గు తేల్చడానికి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇంత తీవ్రమైన సమస్యను పక్కదారి పట్టి, రాజకీయ క్రీడా ,పోలీస్ క్రిమినల్ కేసులు ,బిజెపి టిఆర్ఎస్ పార్టీ ల మధ్య పోరాటంగా మారడం శోచనీయమన్నారు. బండి సంజయ్ రాజకీయ క్రీడా, రాజకీయ అవకాశవాదం, ఈ లేకేజీల వ్యవహారాన్ని రక్తి కట్టించింది ప్రభుత్వం ,సూత్రధారులు ఎవరో అర్థం కాకుండా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. బండి సంజయ్ ప్రభుత్వాన్ని బాధ్యులుగా చూపిస్తుంటే, ప్రభుత్వం బండి సంజయిని బిజెపి బాధ్యులుగా చూపిస్తున్నారని అన్నారు. అసలు సూత్రధారులు పాత్రధారుల గురించి నిరుద్యోగులకు తెరుమరుగు చేస్తున్నారని అన్నారు. ఈ రాజకీయ క్రీడను ఆపి ,లక్షలాది మంది జీవితాలతో ఆటలాడుకుంటున్న, లక్షలాదిమంది తల్లితండ్రులకు టెన్షన్ కు గురిచేస్తున్న ఈ లీకేజీల మూలాన్ని స్పష్టంగా కనిపెట్టి నిందుతలను కఠినంగా శిక్ష పడేటట్లు చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సిపిఐ ఎం.ఎల్. (ప్రజాపంథా)పార్టీ డివిజన్ నాయకులు సి. రాజు, అమరచింత మండల నాయకులు ఏ సామేలు, బి చింతలన్న జిలాని మొదలగువారు పాల్గొన్నారు.

మోదీనీ గద్దె దింపాలి: సీపీఐ



నవతెలంగాణ- ఆత్మకూరు

మోదీ నియంత పాలనను గద్దె తిప్పేందుకు పోరాడుదామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం బాల నరసింహ అన్నారు. అమరచింత పట్టణంలోని గురువారం అంబేద్కర్ భవన్లో సిపిఐ మక్తల్ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం బాల నరసింహ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ హటావో దేశ్ కి బచావో అనే నినాదంతో పల్లె పల్లెకు సీపీఐ ప్రజా సమస్యలపై ఏప్రిల్ 14 నుండి సీపీఐ ఆధ్వర్యంలో పాదయాత్రలు ప్రారంభిస్తామని తెలిపారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని వ్యతిరేకంగా ప్రజలంతా ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు విజయ రాములు ,కొండన్న, అబ్రహం,భాస్కర్ ,శ్యాంసుందర్, నరసింహ ,లక్ష్మీనారాయణ శెట్టి, మల్లేష్ ,ఎర్రన్న, రవీందర్, వెంకటేష్ , ఆర్ ఎన్ .శంకర్, నరసింహ శెట్టి ,తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో గురువారం బీఆర్ఎస్ నాయకులు బండి సంజయ్ దిష్టిబొమ్మను చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ పలస రమేష్ గౌడ్ మాట్లాడుతూ పదో తరగతి ప్రశ్నాపత్రాల లీక్ కుట్రలో పాల్గొని దొరికిపోయినటువంటి బండి సంజయ్ విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నారని తెలిపారు. ఒక బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉంటూ విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం దారుణ మన్నారు. దీనికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని బండి బిజెపి నుండి బహిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఇది మా ప్రభుత్వాన్ని బదిలాం చేయడానికి ఈ విధంగా చేశారన్నారు. ఈ కుట్రను ప్రజలందరూ గమనిస్తున్నారని ఇలాంటి ఎన్ని కుట్రలు చేసినా ప్రజలే తిప్పి కొడతారని వారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కాగితాల లక్ష్మీనారాయణ ,పాకనాటి కృష్ణ, నాగన్న ,కంచరవి, వినోద్ గౌడ్, ఆవుల రమేష్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి ,సూర్యవంశం గిరి ,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆభరణాలు ఊరేగింపు.

నవతెలంగాణ- ఆత్మకూరు.

ఆత్మకూరు పట్టణంలో గురువారం ఉదయం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో భద్రపరిచిన అమరచింత మండలం నందిమల్ల గ్రామానికి చెందిన చింతల మునిరంగ స్వామి ఆభరణాలు ఆలయ కమిటీ సభ్యులు ఊరేగింపుగా ఆత్మకూరు పట్టణంలో నుండి నందిమల్ల వరకు ఊరేగింపుగా తీసుకువెళ్లారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆర్ .మురళీధర్ రెడ్డి, చైర్మన్ ఆర్ రాజేందర్ రే, నారాయణరెడ్డి, సత్య రెడ్డి, సుధాకర్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడ్ ,జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్ ,నాయకుడు రహమతుల్లా, అరుణ్ కుమార్, మహేందర్ రే, ఈర్లదిన్నె శ్రీనివాసులు, బుచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కేసమే మండల సర్వసభ్య సమావేశం

నవ తెలంగాణ -ఆత్మకూరు



సమస్యల పరిష్కరం కేసమే మండల సర్వసభ్య సమావేశం నిర్వహించా మని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. అమంచింత మున్సి పాలిటీ పట్టణంలో మండల పరిషత్ కార్యాలయం నందు మండల సర్వసభ సమావేశం గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలో జరుగు తున్న వివిధ వివిధ శాఖలకు సంబంధించి విషయాలపై చర్చించామన్నారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి, సిబ్బంది , మండల పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, వివిధగ్రామాల కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయంలో అన్నదానం

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని రెండవ వార్డు పరిధిలో గల ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర హనుమాన్ జయంతి సందర్భంగా కేశవ నగర్ మరియు నేతాజీ నగర్ మరియు ఆత్మకూరు స్వర్ణాకార్ల సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాలలో అన్నదానం మిన్న అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఏప్రిల్ 14వ 125 అడుగుల అంబెడ్కర్ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ -కందనూలు

ఏప్రిల్ 14వ తేదీన హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన 125 అడుగుల డా. బీ ఆర్. అంబెడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రతి నియోజకవర్గం నుండి 300 మందిని హాజరు అయ్యే విధంగా చూడాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారి సూచించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె వివరిస్తూ అంబెడ్కర్ జయంతి రోజున హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన 125 అడుగుల అంబెడ్కర్ విగ్రహావిష్కరణను రాష్ట్ర ముఖ్యమంత్రి అవిష్కరించనున్నారని ఈ చారిత్రక కార్యక్రమానికి ప్రతి నియోజకవర్గం నుండి 6 బస్సుల్లో 300 మంది చొప్పున మధ్యాహ్నం 1.30 గంట వరకు సభాస్థలికి చేరుకునేవిధంగా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు. అనంతరం రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం పై సమీక్షించారు. ఇప్పటికే గ్రామ సభ ఆమోదం ద్వారా ఇలాబ్ పోర్టల్ లో నమోదు చేసుకున్న లబ్దిదారుల నుండి లబ్దిదారుని వాటా రూ. 43750 వసూలు చేసే ప్రక్రియ ప్రారంభించి వేగవంతం చేయాలని సూచించారు.కల్వకుర్తి ఆర్డీవో ఆఫీస్ నుండి వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.... నాగర్ కర్నూలు జిల్లా నుండి 24 బస్సుల్లో 4 నియోజకవర్గాల నుండి 300 మంది చొప్పున జనాలను తరలించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి అధికారులకు తగిన ఆదేశాలు జారిచేయడం జరుగుతుందన్నారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వెళ్లే జనాలకు మధ్యాహ్న, రాత్రి భోజనం, అల్పాహారం, మంచినీరు వంటి అన్ని వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. 14న ఉదయం మండలాల్లో బస్సులు ఏర్పాటు చేసి ఎక్కించుకొని సాయంత్రం తిరిగి ఎక్కిన చోటనే వదిలిపెట్టే విధంగా ప్రతి బస్సుకు ఒక లైజన్ ఆఫీసర్, ఒక పోలీస్ కానిస్టేబుల్ ను నియమిస్తామని తెలియజేసారు. కల్వకుర్తి నుండి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామ్ లాల్, కల్వకుర్తి ఆర్డీవో రాజేష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ మోతిలాల్, ఆర్డిఓలు హనుమాన్ నాయక్, నాగలక్ష్మి, రాంచందర్ నాయక్, పిడిడి.ఆర్డీఓ నర్సింగ్ రావు, జడ్పి డిప్యూటీ సిఈఓ భాగ్యలక్ష్మి , రవాణా శాఖ అధికారి ఎర్రి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

టౌన్ హాల్ నిర్మాణం పూర్తి చేయాలి : కలెక్టర్

నవ తెలంగాణ - వనపర్తి



వనపర్తి పట్టణ ప్రజలకు వివిధ ప్రదర్శన కార్యక్రమాలు ప్రభుత్వ కార్యక్ర మాలకు అనువుగా ఉండే టౌన్ హాల్ నిర్మాణం పనులు పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. గురువారం వనపర్తి పట్టణంలో నిర్మిస్తున్న టౌన్ హాల్ భవన నిర్మాణ పనులు, ఫ్లోరింగ్, కలరింగ్ విద్యుత్, త్రాగునీరు, శానిటేషన్ గ్రీనరీ తదితర పనులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాజీవ్ చౌక్ రోడ్డు వైడ్నింగ్ పనులు పరిశీలించారు. పనులు వారం రోజులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బుగ్గపల్లి తాండ మిషన్ భగీరథ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విక్రమ్సింహారెడ్డి,ఈ.ఈ. దేశ్యనాయక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఫోటో గ్రాఫర్ల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - తిమ్మాజీపేట

తిమ్మాజియిపేట మండలానికి చెందిన ఫోటోగ్రాఫర్ల నూతన కమిటీని గురువారం మండల కేంద్రంలో నాగర్ కర్నూల్ తాలూకా అధ్యక్షులు రాఘవులు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఎండి సలీం ప్రధాన కార్యదర్శిగా రాము కోశాధికారిగా యాదగిరి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీను తాలుక ప్రధాన కార్యదర్శి బెల్లం నరసింహ తాలూకా కోశాధికారి ఎత్తపు శివ జిల్లా మాజీ అధ్యక్షులు గంధం ప్రసాద్ మండల సలహాదారులు బాలరాజ్ ప్రకాష్ ఉపాధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి

నవతెలంగాణ - ఊరుకొండ

మండల పరిధిలోని ఉర్కొండ పేట అభయాంజ నేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం ఊరుకొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల సేవాదళ్ అధ్యక్షులు పోలే గణేష్ గత కొన్ని రోజుల నుంచి బైక్ యాక్సిడెంట్ లో కాలు సర్జరీ చేసుకొని విశ్రాంతి తీసుకుంటున్న గణేష్ ను వారి గృహంలో పరామర్శించి ఆరోగ్య క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ఊరుకొండ మండల టౌన్ ప్రెసిడెంట్ ఆరిఫ్ జడ్చర్ల నియోజకవర్గం అసెంబ్లీ సెక్రటరీలు శ్రీనివాస్ యాదవ్, దార బంగారయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు దయాకర్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఊట్కూర్ : హనుమాన్ జయంతి సందర్భంగా మండల కేంద్రమైన ఊట్కూర్ లో గురువారం శోభయాత్ర ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. సీఐ సీతయ్య ఎస్సై రాములు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు

ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి వేడుకలను జయప్రదం చేయండి

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

ఏప్రిల్ 14 న జరిగే భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 132వ జయంతి ఉత్సవాలను అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు పాతుకుల శ్రీశైలం కోరారు. గురువారం అచ్చంపేట పట్టణంలోని రంగాపూర్ కాలనీ లోని చెన్నకేశవ స్వామి దేవాలయం, 8 ఎనిమిదవ వార్డులో అచ్చంపేట అంబేద్కర్ చౌరస్తాలో కరపత్ర ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 132వ జయంతి ఉత్సవాలను అచ్చంపేట పట్టణంలో ఘనంగా నిర్వహించుచున్నామని అంబేద్కర్ వాదులు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ సీనియర్ నాయకులు ఆనంద్, ప్రధాన కార్యదర్శి మీసాల ప్రభాకర్ , కోశాధికారి కొంకి విజయ్, బేడ బుడగ జంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మోతే పెంటయ్య, 8వ వార్డ్ కౌన్సిలర్ రేవెల్లి చిట్టమ్మ రాఘవులు, మాజీ కౌన్సిలర్ లక్ష్మీ హుస్సేన్, తూర్పాటి వెంకట రాములు , రేవల్లి రామనాథం , రేవల్లి రవీందర్ , కళ్లెం నరసింహ , రేవల్లి శంభు లింగం , ఖలీల్ , తాటికొండ గోవర్ధన్, కళ్లెం శ్రీరాములు, కళ్లెం లింగయ్య, తూర్పాటి అల్లూరయ్య,తూర్పాటి ఆంజనేయులు, పర్రె సంతోష్, మోతే నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ గుడి నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ - వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని బండోనిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పలుగుకిందితండా లో హనుమాన్ జయంతిని పురస్కరించుకుని హనుమాన్ గుడి నిర్మాణానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఆదేవిదంగా గ్రామ పర్యటనలో భాగంగా ఇచ్చిన హామీ ప్రకారం హనుమాన్ గుడి నిర్మాణానికి మొదటి విడతగా రూ 1 లక్ష విరాళం అందజేశారు. మిగతా విరాళం దశల వారిగా అందజేస్తామని తెలిపారు.అలాగే గ్రామంలోని నిరుపేద మహిళ సంగీత కు స్వయం ఉపాధి ఏర్పాటు కోసం ప్రణాళిక చేయాలని సభ్యులకు ప్రణాళిక పొందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజయ్య, ఉపసర్పంచ్ పాండు, ఉమాపతి, కిషన్,హాథిరామ్, పంతుల, కొట్యా, లక్య, రాములు, వాల్యా మాత్య, లక్ష్మణ్,శ్రీనివాస్, మున్య, చందు, శంకర్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు భూమి పూజ



తెలకపల్లి : అణగారిన వర్గాల ఆశా జ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకోసం మండల పరిధిలోని గౌరారంలో ప్రధాన కూడలి వద్ద గు రువారం సాయంత్రం భూమిపూజ చేసినట్లు సర్పంచ్ చన్న జంబులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జమ్ములు ఉప సర్పంచ్ రామ్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు జంగమ్మ, మాజీ సర్పంచ్ కువలేశ్వర్‌రెడ్డి, గ్రామస్తులు మల్లయ్య సత్యకుమార్, రాజేందర్‌గౌడ్, రాజారెడ్డి, ఆంజనేయులు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాంల తనిఖీ

- అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్

నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ పట్టణం కొల్లాపూర్ చౌరస్తా సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంలను జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోతిలాల్ గురువారం తనిఖీ చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలమేరకు ప్రతి మూడు నెలలకొకసారి నిర్వ హించే గోదాంల తనిఖీలో భాగంగా తాళంవేసి ఉన్న స్ట్రాంగ్ రూంను పొలిటికల్ పార్టీవారితో కలిసి రెవెన్యూ సిబ్బందితో తాళం తీయించి పరిశీలించారు. భద్ర తలో ఏమాత్రం అశ్రద్ధతగ్గదని, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిబ్బందికి ఆయన సూచించారు. ప్రతి మూడునెలల ఒకసారి ఈ వీఎం గోదాంలను పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల క్షన్ తాసిల్దార్ రవికుమార్, సూపరింటెండెంట్ కర్ణాకర్, ఎన్నికల డీటీ రాఘ వేందర్, వైఎస్ ఆర్‌సీపీ హుస్సేన్ , లక్ష్మయ్య, ఎంఐఎం అలీ, ఖాజా సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.



అంబలి కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ- అచ్చంపేట

రక్షిత మహిళా సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలోని సివిల్‌కోర్టు ఎదుట ఏర్పాటుచేసిన అంబలి కేంద్రాన్ని ప్రభుత్వ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, జీబీ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ శ్రీమతి గువ్వల అమల గురువారం ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.. వివిధ గ్రామాల నుంచి తమ తమ పనులకోసం అచ్చంపేటకు వచ్చే ప్రజలకు అంబలిని అందించేందుకు ముందుకు వచ్చిన సొసైటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు మనోహర్, మున్సిపల్ చైర్మన్ నరసింహగౌడ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీమతి అరుణ, నాయకులు రాంబాబునాయక్, రమేష్‌రావు, శంకర్ మాదిగ, పులీజాల రమేష్, సొసైటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు

- ఆర్డబ్ల్యూఎస్ డీఈ



అచ్చంపేట : సలేశ్వరం లింగమయ్య జాతరలో ప్రజలకు ఇబ్బందులు లేకుం డా గ్రామీణ తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ ఆధ్వర్యంలో ఉచి తంగా తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నామని ఆర్డబ్ల్యూఎస్ డీఈ హేమలత తెలిపారు. మూడు రోజులుగా జరుగుతున్న సలేశ్వరం జాతరకు వివిధప్రాంతాల నుంచి భక్తులకులు, యాత్రికులు అధిక సంఖ్యలో తరలి వస్తున్నారు. భక్తులను అంచ నా వేసి వారికి సరిపోయే విధంగా వాటర్ ట్యాంకుల ద్వారానీరు సరఫరా చేస్తున్నామని తెలిపారు. ముందు జాగ్రత్తగానే మినీవాటర్ ట్యాంకులు ఏర్పా టు చేశామని, అదేవిధంగా 20వాటర్ ట్యాంకుల ద్వారా ప్రతిరోజూ అందు బాటులో ప్రజలకు కావాల్సిన నీరు ఉంచుతున్నామన్నారు. ఫరహాబాద్, పుల్ల య్యపల్లి పెంట, రాంపూర్ పెంటస్వామి జతర సమీపంలో ట్యాంకులను అందుబాటులో ఇస్తున్నామన్నారు.

రేపు రహదారుల దిగ్బందాన్ని జయప్రదం చేయాలి

- ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బుక్కపురం మహేష్



అచ్చంపేట : మన్ననూరు గురుకుల పాఠశాలలో మృతిచెందిన నిఖిత కుటుం బానికి న్యాయంచేయాలని డిమాండ్ చేస్తూ.. మాదిగ రిజర్వేషన్ పోరా టసమితి అను బంధ సంఘాలు ప్రజా సంఘాలు, కులసంఘాలు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 8న హైదరాబాద్ శ్రీశైలం ప్రధాన రహదారి దిగ్బందాన్ని జయప్రదం చేయాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు బుక్కా పురం మహేష్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. ప్రజలకు, ప్రజాస్వామ్యవాధులకు, మేధావులకు అందరు తరలిరావాలని పిలు పునిచ్చారు. నిఖిత కుటుంబానికి న్యాయంచేసే వరకు అందరూ కలిసికట్టుగా ఉద్యమానికి సహకరించాలని పిలుపునిచ్చారు. అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, కులసంఘాలు, వ్యాపార, వా ణిజ్య, సంఘాల నాయకులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కన్వీనర్ గుద్దటి ప్రవీణ్, ఎంఎస్ఎఫ్ కో -కన్వీనర్ అనిల్, ఉప్పునూంతల ఎమ్మార్పీఎస్ కన్వీనర్ ఆంజనేయులు, నాయకులు బర్పాటి రాజు, మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే సహించేది లేదు..

నవతెలంగాణ -కల్వకుర్తి

రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రతిష్ట పాలు చేసేందుకు బీజేపీ నాయకులు విద్యా ర్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని తెలంగాణ జాగృతి విద్యార్థి విభా గం జిల్లా అధ్యక్షుడు గణేష్ అన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడు దల చేశారు. అధ్యక్ష స్థానంలో ఉన్న బండి సంజయ్ చిల్లర చేష్టలకు దిగి అడ్డంగా దొరికిపోయాడని ఆయన మండిపడ్డారు. కులాల మధ్య మతాల మధ్య చిచ్చురేపి ఓట్లు తెచ్చుకునేందుకు బీజేపీ నాయకులు కుట్రలు చేస్తున్నా రని, వారి ఆటలు తెలంగాణ రాష్ట్రంలో సాగవని అన్నారు. ఇప్పటికైనా బీజేపీ నాయకులు పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు.

రేపు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పనిదినం

- డీఈవో గోవిందరాజులు

నవతెలంగాణ- కందనూలు

రెండో శనివారం సెలవు ఉండదని, ఏప్రిల్ 8వ తేదీ హాఫ్ డే అన్ని పాఠ శాలలు యథావిధిగా నడుస్తాయని డీఈవో గోవిందరాజులు గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 8న పదోతరగతి విద్యార్థులకు గణిత పరీక్ష ఉంటుందని, అదేవిధంగా హాఫ్ డే స్కూల్స్‌లో రెండో శనివారం అన్ని పాఠశాలలకు పనిదినమని, ఉపాధ్యాయులందరూ విధిగా పాఠశాలలకు హాజరుకావాలని డీఈవో తెలిపారు.

పేదరిక నిర్మూలనకు ఆర్డీటీ కృషి

బల్మూరు: పేదరికం నిర్మూలన కోసం ఆర్డీటీ సంస్థ నిరంతరంగా కృషి చేస్తుందని జోనల్ రీజినల్ డైరెక్టర్ పుష్పలత అన్నారు. గురువారం మండల పరిధిలోని నర్సాయిపల్లిలో సర్పంచ్ దేశనాయక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో వివిధ కారణాలతో తల్లిదండ్రులకు దూరమైన పిల్లలు అనాథగా మిగిలి వివిధ రోగాల బారినపడుతున్న తరుణంలో ఆర్డిక సంస్థ ద్వారా పేదపిల్లలకు ఉచిత వైద్యం అందిస్తున్నామన్నారు. అదేవిధంగా రక్తహీన వ్యాధులతోపాటు సోరియాసిస్ వ్యాధులకు బారినపడిన వారికి ఉచి తంగా వైద్యం అందించి మందులను సరఫరా చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్మూర్ ఏరియా కో-ఆర్డినేటర్ హరినాథ్‌తోపాటు గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు.



'పది' పరీక్షా కేంద్రాల తనిఖీ



నవతెలంగాణ -కందనూలు/కల్వకుర్తి టౌన్

పదోతరగతి పరీక్షల నిర్వహణలో భాగంగా మౌళిక వసతులు సరిగా ఉండాలని, కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కల్వకుర్తి, అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను, కల్వకుర్తి కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జ్యోతి బాపూలే గురుకుల పాఠశాల, నిర్మల విద్యాలయం పాఠశాలలను కలెక్టర్ ఆకస్మి కంగా సందర్శించి పదోతరగతి పరీక్ష కేంద్రంలో విద్యార్థులు ఆంగ్లపేపర్ పరీక్షా రాయు విధానం, సరళిని పరిశీలించారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలను కలెక్టర్ చీఫ్ సూపరింటెండెంట్‌లను అడిగి తెలుసుకున్నారు. మాస్ కాపీయింగ్ జరుగకుండా బాధ్యులు పర్యవేక్షించాలని ఇన్‌విజిలెటర్స్‌ను ఆదేశించారు. విద్యా ర్థులకు కల్పించిన మౌళిక వసతులను పరిశీలించారు. పరీక్షా హాలులో నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, వెలుతురు, ఉండాలని, తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికారలు, సెల్‌ఫోన్ అను మతించరాదని, సమీపంలో ఎటువంటి జిరాక్స్ సెంటర్లు ఉండరాదని, 144 సెక్షన్ పటిష్ఠంగా అమలు చేయాలని సంబంధిత పోలీసు అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే పరీక్షాకేంద్రాల్లోకి అనుమతించాలని పోలీస్‌సిబ్బందిని ఆదేశించారు. ఏ ఒక్కరు సెల్ ఫోన్‌తో పరీక్షా కేంద్రాల్లోకి రాకూడదని ఆదేశించారు. కలెక్టర్‌తోపాటు డీఈవో గోవిందరాజులు, తాసిల్దార్లు రామ్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, నోడల్ అధికారి కుర్మయ్య, చీఫ్ సూపరిం టెండెంట్‌లు తదితరులు ఉన్నారు. నాగర్‌కర్నూల్ పట్టణంలో రాష్ట్ర పరిశీల కురాలు వెంకట నరసమ్మ జిల్లా కేంద్రంలోని ఆరు పరీక్షాకేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. గురువారం ఆంగ్ల పరీక్షకు 35మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఈవో గోవిందరాజులు తెలిపారు.

బీటీ రణదివే ఆశయాలను కొనసాగిద్దాం



కందనూలులో..



తెలకపల్లిలో..

- జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్

నవతెలంగాణ- కందనూలు

ఐక్య పోరాటాల ఉద్యమ నాయకులు సీఐటీయూ వ్యవస్థాపకుడు బీటీ రణదీవే సమసమాజ నిర్మాణానికి అందించిన ఆశయాలను కొనసాగిద్దామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో సీఐ టీయూ ఆధ్వర్యంలో బీటీ రణదీవే వర్ధంతిని ఘనంగాం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో సీఐటీయూ నాయకులు హుస్సేన్, కృష్ణ, ప్రసాదు, సైదులు పాల్గొన్నారు

తెలకపల్లి : మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో గురువారం రణదీవే వర్ధం తి సందర్భంగా సీపీఎం మండల నాయకులు నందిపేట భాస్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నా యకులు హుస్సేన్, కాశన్న కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిఖిత మృతిపై న్యాయ విచారణ జరిపించాలి

నవతెలంగాన- కల్వకుర్తి

మున్ననూరు సాంఘిక సంక్షేమ పాఠశాలలో చదువుతున్న నిఖిత ఆత్మహత్యపై అనేక అనుమానాలు ఉన్నాయని ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పరుషరాములు మాట్లాడుతూ.. ఏడో తరగతి చదువుతున్న బాలిక ఆత్మహత్య చేసుకోవడం నమ్మలే కపోతున్నామని, ఈ సంఘటనపై మరేదో కారణం ప్రచారం సాగుతున్న నేప థ్యంలో సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినపత్రం ఇచ్చిన వారిలో కేవీపీఎస్ నాయకులు శ్రీనివాసులు, మహేష్, కృష్ణయ్య, జగన్, పాండు తదితరులు ఉన్నారు.



కల్వకుర్తిలో..

నవతెలంగాణ- పెంట్లవెల్లి

నిఖిత కుటుంబానికి న్యాయం చేయాలని కేవీపీఎస్ ఆధ్వర్యంలో గురువారం తాసిల్దార్ దామోదర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ హన్మంతు మాట్లాడుతూ.. మన్ననూర్ గురుకులలో చదు వుతున్న నిఖిత అనే విద్యార్థిని మార్చి6న హత్యచేసి ఆమె మృతిని ఆత్మ హత్యగా చిత్రీకరించిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకొవాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో కేవీపీఎస్ మండల ఉపాధ్యక్షుడు ఏదుల రామకృష్ణ, గోపాల్, ఈశ్వరయ్య, మహేష్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



పెంట్లవెల్లిలో..

ఉపాధి హామీ పనులపై సమీక్ష

తిమ్మాజిపేట : ఉపాధిహామీ పనుల నిర్మాణపై ఎంపీడీవో కరుణశ్రీ సమీక్ష సమా వేశం నిర్వహించారు. తిమ్మాజిపేటలోని ఉపాధి హామీ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లుతో సమీక్ష జరిపారు. సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధిపనులకు కూలీలు అధిక సంఖ్యలో వచ్చేందుకు వారికి అవగాహన కల్పించాలని సూచించారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం యాప్‌లో కూలీల వివరాలు నమోదుపై ఎంపీడీవో సూచనలు, సలహాలు ఇచ్చారు. అదేవిధంగా కూలీలకు వారు చేసిన పనులకు సకాలంలో డబ్బులు అందేలా చర్యలు తీసుకోవడంపై ఆమె పలు సూచనలు చేశారు. ఉపాధి పనుల నిర్వాహణపై ఉపాధిహామీ, పంచాయతీ కార్యదర్శుల నుంచి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో టెక్నికల్ అసిస్టెంట్లు లక్ష్మి, బాలరాజ్, తాజుద్దీన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.



ప్రజా పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు



నవ తెలంగాణ- బిజినేపల్లి

దేశంలో ప్రజాపోరాటాలు ప్రజా ఉద్యమాలద్వారానే కార్మికవర్గ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని పోరా టాలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని పాలెంలో సీఐటీయూ వ్యవస్థా పక అధ్యక్షుడు బీటీ రణ దివే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళుర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దేశంలో కార్మిక వర్గం ఐక్యం కాకుండా బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చి కార్మిక వర్గాన్ని ఐక్యంగా చేయకుండా విచ్చిన్నం చేయడానికి పూను కున్నారన్నారు. ఎనిమిది గంటల పనిదినాలకోసం సాగిన మహత్తర ఉద్యమాలు నడిపిన కార్మికవర్గం ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 8గంటల పనిదినాలను 12 గంటలకు పెంచాలని, మోదీ నిర్ణయించడం కార్మిక హక్కు ల ను కాలరాయడమేనని ఆయన అన్నారు. ఉత్పత్తి జరిగితే నే దేశ అభివృద్ధి జరుగుతుందని మోదీ చెప్పడం కార్పొరేట్లకు ఊడిగం చేయడమేనని అన్నారు. ఈ దేశానికి సంపద సృష్టి కర్తలు బడా పారిశ్రామిక వేత్తలను మోదీ చెప్పడం కార్మికవ ర్గాన్ని అవమానించడమేనని అన్నారు. మరొకవైపు కనీస వేతన చట్టాన్ని అమలు చేయకుండా కార్మికుల కనీస వేతనా న్ని రోజువారి 175 రూపాయలు నిర్ణయించడం కార్మికుల శ్రమను దోచుకోవడమేనని అన్నారు. ఇప్పటికైనా దేశంలో కార్మికవర్గం అంతా ఐక్యపోరాటం ద్వా రానే ప్రజాఉద్యమాల ద్వారానే కార్మిక హక్కులు సిద్ధిస్తాయన్నారు. ఈ కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వర్ధం పర్వతాలు, పంచాయతీ యూనియన్ అధ్యక్ష సలహాదారులు మందడి అమరేందర్, బత్తుల వెంకటేశ్వర్లు, రామేశ్వరమ్మ, కొండయ్య, పర్వతాలు, మశన్న, శ్రీశైలం, బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు శివకుమార్, దుగ్గాని మహేష్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి : తపస్

కందనూలు: తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న విద్యారంగా ఉపా ధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపా ధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజారెడ్డి, శేఖర్ ప్రభుత్వానికి డిమాండ్‌చేశారు. ఈ మేరకు తమ డిమాండ్ల సాధనకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న దశల వారీపోరాటంలో భాగంగా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉపా ధ్యాయులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బదిలీలు, పదోన్నతులను రాష్ట్ర ప్రభుత్వం ఈ వేసవిలోనే పూర్తిచేసి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. సీపీఎస్ రద్దు హామీని అమలు చేయాలన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని డిమాం డ్ చేశారు. ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. అనం తరం కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివా స్‌కు డిమాండ్లతో కూడిన వినతపత్రాన్ని అందించారు. ఈ కార్యక్ర మంలో తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షు డు వెంకట్‌రెడ్డి, రాష్ట్ర అకాడమిక్ కన్వీన ర్ డాక్టర్ ఎం సురేఖ, ప్రసాద్, ప్రవీణ్, వెంకటేష్, రాజశేఖర్‌రావు, భాస్క ర్‌రెడ్డి, అరవింద్, శారద, శకుంతల, రాధిక, వనజ, శ్రీలత, కట్ట శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, హరి కృష్ణప్రసాద్, విజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కఠినంగా శిక్షించాలి: కేవీపీఎస్



నవ తెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏవో శ్రీనివాస్‌కు కేవీపీఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మార్చి 6న గురుకుల పాఠశాలలో మృతి చెందిన నిఖిత మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని కేవీపీ ఎస్ జిల్లా అధ్య క్షుడు అంతటి కాశన్న డిమాండ్ చేశారు. కుటుంబంలో ఒక రికి ఉద్యోగం ఇ వ్వాలని, రూ. 50లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలన్నారు. ని ఖిత హత్యను సమగ్రంగా విచారించి కారకులైన వారిని ఎస్సీ, ఎస్సీ అట్రాసి టీ నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కేతపల్లి సత్యనారాయణ, కృష్ణ,హుస్సేన్,రాములు, చంద్రయ్య పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ- కల్వకుర్తి

మున్సిపాలిటీ పరిధిలోని జయప్రకాష్ నగర్ హనుమాన్ ఆలయంలో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు హనుమాన్ జయంతి శు భాకాంక్షలు తెలిపారు. హనుమాన్ శోభయాత్ర భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, హనుమ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : మండల కేంద్రంలోని హనుమాన్ స్వామి దేవాలయంలో గురు వారం హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులు ప్రజలు ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తుల ప్రజల ఆధ్వర్యంలో బాజా భజంత్రీలు, మహిళల కోలాటాలు, భక్తి పా టలతో అంగరంగ వైభవంగా ఆంజనేయ స్వామి శోభయాత్ర నిర్వహించారు. అదేవిధంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు, ప్రజలు మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

నూతన మండల కమిటీ ఎన్నిక



నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలో గురువారం ఫొటో, వీడియోగ్రఫీల సంఘం సమా వేశం మిత్రరాజు అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా మండల ఫొటో, వీడియోగ్రఫీ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కాసిం హాజరై మండల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు మిత్రస్టూడియోరాజు ఒక ప్రకటనలో తెలిపా రు. మండల అధ్యక్షుడిగా మల్లేష్ (హాసిని స్టూడియో) ప్రధాన కార్యదర్శిగా వేణుగోపాల్ (త్రినేత్ర ఫొటోస్టూడియో) కో-శాధికారిగా సతీష్‌యాదవ్, ఉపా ధ్యక్షుడిగా శివశంకర్‌గౌడ్, ప్రచార కార్యదర్శిగా సురేష్ ముదిరాజ్‌లను ఎన్ను కున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ మిత్రరాజు, సనా మహమూ ద్, మ ద్దిలేటి, స్టార్ రాజు, నరసింహచారి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బినామీ కాంట్రాక్టర్‌తో సీసీ రోడ్డు పనులు

నవతెలంగాణ- అచ్చంపేట

పట్టణంలోని వలపట్లకాలనీలో జరుగుతున్న సీసీరోడ్డు పనులను బినామీ కాంట్రాక్టర్ చేస్తున్నాడని, అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నాసిరకంగా సీసీరోడ్డు నిర్మాణం చేస్తున్నాడని కౌన్సిలర్ అంతటి శివ ఆరోపించాడు. గురువారం సీసీ రోడ్డును విలేకరుల సమక్షంలో పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడారు.. మార్కెట్‌యార్డ్ గోడ అంచు పోటీ దాదాపు 400 మీటర్లు సీసీరోడ్డు పనులు అదేవిధంగా కాంపౌండ్‌వాల్ నిర్మాణం పనులకు రూ. 75 లక్షలు మంజూరయ్యాయి. ఈ పనులను నిరంజన్ అనే కాంట్రాక్టర్ పనులు చేయాల్సి ఉండగా.. ఇంజనీర్ పర్యవేక్షణ లేకపోవడంతో బినామీ కాంట్రాక్టర్ నాణ్యత లేకుండా నిర్మాణం చేస్తూ ప్రజాధనాన్ని దుర్విని యోగం చేస్తున్నారని ఆరోపించారు.

ప్రకటన

మహరాజ శ్రీ గౌరవ సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ కల్వకుర్తి

HMOP 30 of 2022

వారి మధ్య:

1) ఎడ్ల మౌనిక W/o ఎడ్ల మల్లేష్

...... Petitioner

AND

1) ఎడ్ల మల్లేష్

...... Respondent.

To,

శ్రీ ఎడ్ల మల్లేష్ S/o రామశెంద్రి వయస్సు 33సం॥వృత్తి; డ్రైవర్ గ్రా॥వెంకటాపూర్ (వట్టి గోదాల్) మం॥వంగూర్ జిల్లా నాగర్‌కర్నూల్ గారికి నోటీసు తామీలు గురించి

Respondent

ఈ ప్రకటన ద్వారా పై **Respondent** గారు అయిన ఎడ్ల మల్లేష్‌కు తేలియ పరుచునది ఏమనగా మీకు గౌరవ న్యాయస్థానం ద్వారా నోటీసులు **HMOP 30 of 2022** లో పంపగా మీరు తీసుకోవుట లేదు. కా వున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియపరుచున్నది. ఏమ నగా గౌరవ న్యాయ స్థానం నందు తేది12-04-2023 నాడు ఉదయం 10;30 ని॥ మీరు స్వయంగా లేదా మీ వకీలు ద్వారాపై న్యాయస్థానం నందు హాజరుకాగలరు. లేని యెడల లభ్యంగా ఉన్న డ్యాకుమెంట్ ఆధారంగా కేసు తీర్మానించబడును.

" కోర్టు వారి ఉత్తర్వు మేరకు"

S.BHASKER REDDY
Advocate.
Kalwakurthy
Cell:9440886746

పనుల పరిశీలన

నవతెలంగాణ- ధరూర్

గద్వాల జిల్లా కేంద్రంలోని కొండపల్లి రోడ్డు సమీపంలో నూత నంగా రెండు కోట్లతో నిర్మిస్తున్న ఎఫ్ ఎస్ టి వి శుద్ధ కేంద్రంలో జరుగుతున్న పనులను మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్.కేశవ్ గురు వారం పరిశీ లించారు. ఎఫ్ ఎస్ టీ వీ శుద్ధ కేంద్రం పనులు త్వరగా పూర్తి చేయాలని అధికా రులను ఆదేశించారు. ఈ నెల చివరిలో పనులను మొత్తం పూర్తి చేసిన వెంటనే గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారం భోత్సవం చేస్తామని తెలిపారు. కౌన్సిలర్ టీ. శ్రీను, బీఆర్ఎస్ యువ నాయకులు భగీరథ, వంశీ, రిజ్వాన్ , మున్సిపల్ అధికారులు, డీఈ, ఏఈ పాల్గొన్నారు.

మిట్టదొడ్డిలో గిరక పోటీలు



గట్టు : హనుమాన్ జయంతి సందర్భంగా మండలంలోని మిట్టదొడ్డి గ్రామంలో మూడు మండల గిరిక పోటీలను గురువారం ఎంపీపీ విజయ్ కుమార్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడు జాతర్లకు పండగలకు గిరక పోటీలు, బండలాగుడు, కబడ్డీ, క్రికెట్ పోటీలు నిర్వహించుకుంటున్నాం కానీ ఎప్పుడు ప్రత్యేకంగా హనుమాన్ జయంతి సందర్భంగా మూడు గంటల గిరిక పోటీలను నిర్వహించుకుంటున్నామని తెలిపారు. హిందూ సంప్రదాయాన్ని మనం కాపాడుకుంటున్నామని పేర్కొన్నారు. గట్టు మండలం మిట్టదొడ్డి గ్రామంలో గిరిక బండ్ల పోటీలకు రెండో బహుమతి దాత ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ గట్టు మండల అధ్యక్షుడు తుమ్మలపల్లి రవి నాయుడు హాజరై కొబ్బరికాయ కొట్టి పోటీలను ప్రారంభించారు. అంతకుముందుస్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ షడ్రిక్ ఎంపీటీసీ చార్లెస్ నిర్వాహకులు వినోద్ ఉరుకుంద నర్సింలు ప్రనేష్ తదితరులు పాల్గొన్నారు.

రణదివే స్ఫూర్తితో పోరాటాలు

• సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటస్వామి



ధరూర్ : బీటీ రణాదివే స్ఫూర్తితో దేశంలో సామాజిక, ఆర్థిక పోరాటాలు వేగవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.వెంక టస్వామి కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం సీఐటీయూ వ్యవస్థాపక నాయకుడు బీటీ రణాదివే వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఐటీయూ వ్యవస్థాపక నాయకుడు రణాదివే కార్మికులను ఐక్యం చేసి ,కార్మికులలో చైతన్యాన్ని నింపి ఆవిచ్ఛిన్నంగా ఉన్న కార్మికులను ఏకతాటిపైకి తెచ్చి కార్మిక వర్గం కోసం తన జీవితాన్ని దారపోసిన మహనీయుడు అని ఆయన సేవలను కొనియాడారు. సీఐటీయూ ఆధ్వర్యంలో రణాదివే వర్ధంతిని పురస్కరించుకుని ఏప్రిల్ 6 నుంచి 14 వరకు సామాజిక న్యాయ వారోత్సవాలకు సీఐటీయూ పిలుపు నిచ్చిందని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత హక్కులను అణచివేస్తూ, చట్టాలను నిరుగార్చి రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఐటీయూ బీటీ రణాదివే స్ఫూర్తితో సమాజంలోని అని రకాల పీడిత, దోపిడీల నుంచి సంపూర్ణ విముక్తి కోసం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నర్సింహా,జిల్లా నాయకులు రఘు మల్లేష్ రాజు వెంకటేష్, జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ , వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

రణదివే ఆశయాలను కొనసాగించాలి : సీఐటీయూ



అలంపూర్ : సీఐటీయూ ఆధ్వర్యంలో అలంపూర్ మండల కేంద్రంలోని కేవీపీఎస్ కార్యాలయంలో బీటీ రణదివే వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బీ.నరసింహ, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి జీ.రాజులు రణదివే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ 14 గంటల పనిదినాన్ని 9 గంటలకు సాధించారని అన్నారు. సమాజంలో పీడిత, దోపిడీల నుంచి సంపూర్ణ విముక్తి కోసం సీఐటీయూ పోరాడుతు ందన్నారు.దోపిడీ వర్గాలు పెట్టుబడి దారుల ప్రయోజనం కోసం.. పాలకవర్గం కార్మికవర్గాన్ని కులం, మతం,ప్రాంతం, జాతి, భాష, లింగ వివక్షతతో కార్మిక వర్గాన్ని ఐక్యం కాకుండా చూస్తుందని విమర్శించారు. శ్రామిక వర్గాన్ని ఐక్యం చేసేందుకు రాజీలేని పోరాటాలు చేసే దిశగా సీఐటీయూ పనిచేస్తుందన్నారు.కార్యక్రమంలో కేవీపీఎస్ మండల అధ్యక్షుడు కే. వెంకటస్వామి, మున్సిపల్ కార్మికులు మునిస్వామి, ఏసేపు, కుమార్, రాము, జయన్న తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సబ్సిడీ ఇవ్వాలి

• పీవైఎల్ జిల్లా అధ్యక్షులు ఈశ్వర్



ఊట్కూర్/ధన్వాడ : సబ్సిడీలు పేద ప్రజలకు ఇవ్వాలని పీవైఎల్ జిల్లా అధ్యక్షులు ఈశ్వర్ పేర్కొన్నారు.గురువారం మండలంలోని పెద్దపొర్ల గ్రామంలో రేషన్ షాప్ వద్ద పీవైఎల్ , పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు తక్షణమే రేషన్ షాపుల ద్వారా 12 రకాల నిత్యావసర సరుకులతో పాటు 10 కిలోల సన్న బియ్యం పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ ప్రజలపై పన్నుల భారం మోపుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం 5 కేజీలు, కేంద్ర ప్రభుత్వం 5 కేజీల సన్న బియ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వంట గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి సబ్సిడీ ఎత్తేస్తున్నారని విమర్శించారు.ప్రజా పంపిణీ ద్వారా 12 రకాల నిత్యావసర సరుకులు 10 కిలోల సన్న బియ్యం తదితర వాటిని అందించాలని సంతకాల సేకరణ చేపట్టారు. పీవైఎల్, పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో పాతపల్లిలో పీవైఎల్ జిల్లా నాయకులు తిరుమలేష్, గ్రామ అధ్యక్షుడు గణేష్ , కార్యదర్శి గోవర్ధన్, నర్సిం ములు, పీఓడబ్ల్యూ గ్రామ అధ్యక్షురాలు కే.లింగమ్మ , కార్యదర్శి పార్వతమ్మ సభ్యులు లావణ్య, సుజాత ,సంతోషమ్మ, రోజా ,పాతపల్లిలో వాల్ పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో పీ వై ఎల్ , పీఓడబ్ల్యూ నాయకులు, నరసింహులు, కృష్ణయ్య , సిద్దప్ప, హనుమంతు,లింగమ్మ మణెమ్మ ,శంకరమ్మ , పద్మమ్మ ,శివలింగమ్మ ,సీపీఐ(ఎంఎల్)గ్రామ నాయకులు బాబు, లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిది నామినేషన్లు

ఊట్కూర్ : మండలం కేంద్రమైన ఊట్కూర్ లో మత్స్య కారుల సంఘం9 డైరెక్టర్ స్థానాల ఎన్నికకు తొమ్మిది నామినేషన్లు వచ్చినట్లు ఎన్నికల అధికారి టైటాప్ పాల్ గురువారం తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ వీర భద్రయ్య, జూనియర్ ఇన్స్పెక్టర్లు విక్రమ్‌సాయి, నాగరాజు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష

గట్టు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చెన్నయ్య పంచాయతీ కార్యదర్శులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెల పెంపకం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తారుల వెరిఫికేషన్‌పై చర్చించారు. ఇదివరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఎవరైనా మరణించి ఉంటే అట్టి వారిని తొలగించాలని అన్నారు.ఎవరైనా గవర్నమెంట్ ఎంప్లాయ్ ఉంటే తొలగించాలని పేర్కొన్నారు. లిస్టులో ఉన్న పేర్లను మాత్రమే ఎంక్వయిరీ చేయాలని, కొత్త వారి పేర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ నమోదు చేయకూడదని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ శ్రీకాంత్, ఎంపీ ఓ మహేష్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

గట్టు: జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింతలకుంట గ్రామానికి చెందిన లబ్ధిదారులు శకుంతల పరమేష్ గౌడ్ కుటుంబ సభ్యులకు చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కుమారుడు సాయి సాకేత్ రెడ్డి మరియు కేటీ దొడ్డి మండల జడ్పీటీసి రాజశేఖర్ చేతుల మీదుగా సీఎం సహాయనిధి 84,000 రూపాయల చెక్కును అందజేశారు.

అంగన్‌వాడీల సేవలు అమోఘం : కలెక్టర్



ధన్వాడ : సమాజంలో అంగన్వాడీల ద్వారా అందిస్తున్న సేవలు ఆమోఘమని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం నారాయణపేట నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలతో స్థానిక జే.పీ. శెట్టి ఫంక్షన్ హాల్లో స్థానిక ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి అధ్యక్షతన అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అంగన్వాడీ సేవలు వారికి ప్రజాప్రతినిధుల నుంచి కోరుచున్న సహకారం పై సదస్సులో కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో చాలా మందికి రక్తహీనత, అనారోగ్యం, అవసరమైన చురుకుదనం తెలివితేటలు వంటి రుగ్మతలతో బాధపడుతుంటారన్నారు.అనారోగ్య రుగ్మతలను అరికట్టడానికి అంగన్వాడీ కేంద్రంలో సేవలు అందిస్తున్నారన్నారు. గర్భిణులకు గుడ్లు, పౌష్టికా హారం, ఫోలిక్ యాసిడ్ మాత్రలు, సమయానికి టీకాలు ఇప్పించడం ప్రసవం తర్వాత 6 సంవత్సరాల వయస్సు వరకు పిల్లలకు అవసరమైన పౌష్టికాహారం, టీకాలు, ఆట పాటల ద్వారా విద్య నేర్పుతూ పాఠశాలకు వెళ్లి చదువు కోడానికి మనసికంగా పిల్లలను సిద్ధం చేస్తున్నారన్నారు. అలా ఎదిగిన పిల్లలు భవిష్యత్‌లో హుషారుగా తెలితేటలతో విద్యలో రాణిస్తారన్నారు.బాల్య వివాహాల ద్వారా తల్లీ, బిడ్డకు అనారోగ్య సమస్యలు పుట్టిన పిల్లలు వయసుకు తగ్గ ఎత్తు, ఎత్తుకు తగ్గ బరువు లేకుండా ఉంటున్నారన్నారు. ఆరోగ్య సమస్యలకు ముగింపు పలకడానికి అంగన్వాడీ సేవలు సద్వినియోగం చేసుకోవడం ఒక్కటే మార్గమన్నారు. జిల్లాలో అంగన్వాడీ టీచర్లు, ఆయాల సేవలను ప్రశంసించారు. సమాజాహితం కోసం సేవలు అందిస్తున్న అంగన్వాడీ సేవలను మరింత బలోపేతం చేసేందుకు ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాలను సందర్శించడం, ప్రతి బుధవారం 10 నిమిషాల అంగన్వాడీ సమావేశంలో పాల్గొని సమస్యలు తెలుసుకోవడం వాటిని అధికారులతో సమన్వయ పరుచుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తే తక్కువ సమయంలోనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని తీసుకురావచ్చున్నారు. జిల్లాలోని ఏ అంగన్వాడీ కేంద్రంలో అయిన సరే ప్రజాప్రతినిధులు మౌళిక వసతులు కల్పించేందుకు ముందుకువస్తే వారు ఖర్చు చేసే మొత్తంలో సగం నిధులు తన సీబీఎఫ్ నిధుల నుంచి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.అంగన్వాడీ సేవలను ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో సద్వినియగం చేసుకునేందుకు కృషి చేయాలని ప్రజాప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్థానిక శాసన సభ్యులు ఎస్. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కొత్తగా చివరగా ఏర్పడినప్పటికీప్రజాప్రతినిధుల కృషి, అధికారుల సహకారం సమన్వయంతో రాష్ట్రంలో అన్ని రంగాల్లో మొదటి మూడు స్థానాల్లో నిలుస్తున్నామని సగర్వంగా తెలి పారు. ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేసినందుకు కలె క్టర్, జిల్లా సంక్షేమ అధికారిని ప్రశ ంసించారు.అంగన్వాడీ టీచర్ ఇంట్లో ఒక తల్లి మాదిరిగా పిల్లలకు ఆట పాటల ద్వారా లాలించడం, సమయానికి గుడ్లు, పౌష్టికాహారం అందించడం బాలామృతం తినిపించి పిల్లలను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్ది విద్యను సైతం అందిస్తుందన్నారు. ఇకనుంచి ఈ నియోజకవర్గంలోని అన్ని వార్డులు, గ్రామాల్లో ప్రజాప్రతినిధులు తమవంతు సహకారం అందుంచేందుకు ముందుకు వచ్చి అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించి సేవలను బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు.అనాథ పిల్లలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని, అనాథ పిల్లలను గురుకులాల్లో సీటు కల్పించి చదివిస్తామని తెలిపారు.అనంతరం ఉత్తమ సేవలు అందించిన కొత్తపల్లి అంగన్వాడీ టీచర్, విద్యా శాఖలో పని చేస్తున్న పద్మజా, సఖి కేంద్రం లీగల్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కవిత, జిల్లా సంక్షేమ శాఖ ఉద్యోగిని భారతి లకు ఎమ్మెల్యే, కలెక్టర్ శాలువా లతో సత్కరించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్, మున్సిపల్ చైర్మన్ గందే అనుసుయా, వైస్ చైర్మన్ హరినారాయన్ భట్టాడ్, జెడ్పీ వైస్ చైర్మన్ సురేఖ, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, పంచాయతీ సెక్రటరీలు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



ఆధార్ నవీకరణ చేసుకోవాలి : అదనపు కలెక్టర్





ధరూర్ : ఆధార్ తీసుకొని 10 సంవత్సరాలు దాటిన వారు తప్పని సరిగా ఆధార్ (నవీకరణ) అప్డేట్ చేసుకోవాలని అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ అన్నారు. గురువారం కల్లెక్టరేట్ కార్యాలయ సమావేశం హాల్‌లో మీసేవ సెంటర్ల ఆపరేటర్లు , జిల్లా అధికారులతో ఆధార్ నవేకరణ ప్రక్రియ పై పోలీస్, రెవెన్యూ, పంచాయతీ, సంక్షేమ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్ కార్డు పొంది 10 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరూ తమ కార్డ్ను పూర్తి వివరాలతో నవీకరించుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరికి అద్దర్ కార్డు ఉండాలని , పేరులో మార్పు చేయాలన్న, పుట్టిన తేది మార్చాలన్న , జెండర్)లింగం) తప్పుగా నమోదైతే మార్చుకోవాలన్నారు. అందుకు అధికారులు ఆధార్ నవీకరణ పై అవగాహన కల్పించాలన్నారు. ఆధార్ కార్డులో చేసే మార్పుల ద్వారా జరిగే మోసాలను అరికట్టేందుకు యూఐడీఏఐ జారీ చేసిన ఆదేశాలను ఆధార్ కేంద్రాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఆదార్ కార్డులో సవరణలు చేసుకునే వారి వయస్సును బట్టి మూడు కేటగిరిలుగా విబజించారని, 0-5 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు మొదటి క్యాటగిరి, 18 సం.లోపు వారిని రెండో క్యాటగిరి, 18 సం పై బడిన వారిని మూడో క్యాటగిరిగా చేసారన్నారు. మూడు రకాల దరఖాస్తు పత్రాలను పెట్టారని తెలిపారు. ఆదార్ నమోదు కోసం బర్త్ సర్టిఫికేట్, పాన్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ ఐ డీ , బ్యాంకు పాస్ పుస్తకం ఏదైనా ఐడీ ప్రూఫ్‌తో అప్డేట్ చేసుకోవాలని పేర్కొన్నారు. మొబైల్ నెంబర్ తప్పని సరిగా ఉండాలన్నారు. మున్సిపల్ కమిషనర్, తాహసీల్దార్ జారి చేసిన గుర్తింపు పత్రాలను చుపాలని, ఆదార్‌పై ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఉంటే జోగులాంబ గద్వాల్ జిల్లాగా మార్చుకోవాలని సూచించారు. సమావేశంలో ఆధార్ రీజినల్ అధికారి అనిల్, శిశు సంక్షేమ అధికారి ముసాయిదా బేగం, డీపీఓ శ్యాం సుందర్, ఈడీఎం శివ , ఆదార్ నమోదు ఆపరేటర్లు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక పంపించాలి

అర్హులైన లబ్ధిదారుల ఎంపికకు వార్డు సభల ద్వారా తీసుకున్న సమాచారాన్ని ఎక్సెల్ ఫార్మాట్‌లో సాయంత్రం వరకు సబ్మిట్ చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ సమావేశ హాలు లో డబుల్ బెడ్రూంకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక లో వార్డులో సభలు నిర్వహించి తీసుకున్న సమాచారంను ఎక్సెల్ ఫార్మాట్ లో మెయిల్ ద్వారా పంపించాలని అధికారులను ఆదేశించారు.అధికారులు తీసుకున్న సమాచారంలో పొరపాట్లు జరుగకుండా పూర్తి స్థాయి సమాచారం ఉండాలని సూచించారు. ఎస్సీ అయి వుండి వికలాంగుడుగా ఉంటే అర్హుడిగా గుర్తిస్తు పర్మాట్ లో తప్పని సరిగా ఫిలప్ చేయాలనీ , ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ , ఎక్స్ సర్వీసు మెన్ వారికీ రిజర్వేషన్ ఉంటుందని , ప్యార్మాట్ లోని రిమార్కుల కాలంలో తీసుకున్న సమాచారాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు.

ఆహారంతో పాటు వ్యాయామం తప్పనిసరి : జడ్జీ



ధన్వాడ : ఆరోగ్యం కోసం.. ఆహారంతో పాటు వ్యాయామం చేయడం తప్పనిసరిగా చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జీ శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రిలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వ ర్యం లో ప్రజల ఆరోగ్యం పై అవగాహన కల్పించలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ, ఆసక్తి, బాధ్యత, సంకల్పం కలిగి మంచి జీవన శైలీతో సంపూర్ణ ఆరోగ్యం సొంతం చేసుకోవాలని అన్నారు. ప్రతిరోజు తీసుకునే ఆహారంలో మార్పుల ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చున్నారు. అందుకు చిరుధాన్యాలను స్వీకరించాలని సూచిం చారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు ఆశా, ఏఎన్ఎంల సేవలను గుర్తుచేసి అభినందించారు.జూనియర్ సివిల్ జడ్జీ మహ్మద్ ఉమర్ మాట్లాడుతూ దేవుడు ప్రసాదించిన ప్రకృతిని దూరం చేసుకోవడం వల్లనే ప్రస్తుత సమాజంలో ఆరోగ్య సమస్యలు అధికమవుతున్నాయని అన్నారు. ప్రతిరోజు సూర్యరశ్మి శరీరానికి తగలడం వల్ల ఎన్నో రకాల ఆరోగ్య సమస్యలు దూరమవుతాయన్నారు. ప్రకృతిని ఆస్వాదిస్తూ ఉదయాన్నే వ్యాయామాలు చేయాలన్నారు. ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే ఆహార నియమాల్లో మార్పులు చేసుకోవడం ఆవశ్యకత ప్రస్తుత సమాజంలో చాలా అవసరం అన్నారు. జంక్ ఫుడ్‌ల నుంచి పిల్లలను దూరం చేయడం చిరుధాన్యాలతో రుచికరమైన ఆహార పదార్థాలను అలవాటు చేయడం ద్వారా ఆరోగ్యాలను కాపాడుకోవచ్చని అన్నారు. అనంతరం చైల్డ్లన్స్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంజిత్, స్టాఫ్ నర్స్, సూపరింటెండెంట్ సరోజ, న్యాయవాది నందు నామాజీ, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలను సందర్శించిన ఏఎంఓ



కృష్ణ : మండలంలోని హిందూపూర్ గ్రామ శివారులోని కేజీబీవీ పాఠశాలను జిల్లా ఏఎంఓ విద్యాసాగర్ గురువారం సందర్శించారు. పాఠశాలలో మౌ లిక సదుపాయాల కల్పన, పాఠ శాలలో పలు రికార్డులను పరిశీ లించారు. ఆరో తరగతి నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థుల పరీక్షలకు ప్రశ్నాపత్రాలను తయా రీకి సిద్ధం చేసుకోవాలని సూచించారు. పరీక్షలు రాస్తున్న పదవ తరగతి విద్యార్థులకు గణితంలో ఉన్న సమస్యలను ఎలాగ పరిష్కరించాలని విద్యార్థులకు వివరించారు, విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎస్‌ఓ శాలిని, ఉపాధ్యాయులు,సీఆర్పీ ఆమీన్ పాల్గొన్నారు.

నర్సరీ పరిశీలన

ఊట్కూర్ : మండలంలోని లక్ష్మీపల్లి గ్రామంలోని నర్సరీని ఈ ఓ పీఆర్డీ వెంకటేశ్వర్‌రెడ్డి గురువారం పరిశీ లించారు. ఈ సందర్భంగా నర్సరీ లో ఎన్ని మొక్కలు ఉన్నాయి .. వాటి వివరాలను అడిగి తెలుసుకుని మొక్కలను పరిశీ లించారు. అనంతరం నిర్వాహకులతో మాట్లాడుతూ నర్సరీలో మొక్కలు పెరగడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగు సూచనలు , సలహాలు చేశారు.



కొనసాగుతున్న పది పరీక్షలు



ఊట్కూర్ : మండలంలో పదో తరగతి పరీక్షలు కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలోని బాలుర,బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్ష రెండు సెంటర్‌లు , అలాగే మండలంలోని పులిమామిడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక సెంటర్ కొనసాగుతుంది. పరీక్ష సెంటర్‌ల వద్ద 144సెక్షన్ విధించినట్లు ఎస్సై రాములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు కేంద్రాల వద్ద 15 మంది పోలీస్ సిబ్బందిని నియమించి, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

కనుల పండువగా పల్లకీసేవ..



మరికల్ / ఊట్కూర్ : మరికల్ మండల కేంద్రంలో పడమటి ఆంజనేయస్వామి వారి పల్లకీ సేవ గురువారం కన్నుల పండువగా నిర్వహించారు. బజరంగదళ్,యువక మండలి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదానం చేశారు. మండలంలోని వివిధ గ్రామాలలో ఆంజనేయ స్వామి జయంతిని పురస్కరించుకొని ఆలయాల్లో పూజలు నిర్వహించారు. మరికల్ , అప్పంపల్లి, ఎక్లాస్ పూర్, తిలేరు ,పల్లె గడ్డ, పెద్ద చింతకుంట, మండలంలోని గ్రామాల్లో ఆంజనేయస్వామికి భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదానం చేశారు. ఊట్కూర్ మండలంలోని బిజ్వార్‌లో వెలిసిన వ్యాసరాయల మహర్షిచే పడమటి ఆంజనేయ స్వామి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి వేకువ జామునే ఆలయ అర్చకులు నరసింహచారి ,జోషి, రవికుమార్ చారి, వేణు గోపాలచారిలచే సుప్రభాత సేవ,గణపతి పూజ, అభిషేకం, పుష్పాలంకరణ, మహా నైవేద్యం, పంచామృతాభిషేకం, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ చేశారు. అనంతరం భక్తులకు ఆలయఅభివృద్ధి కమిటీ మెంబర్ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.కార్యక్రమంలో బజరంగ్దళ్ కార్యవర్గ సభ్యులు,మండల కార్యవర్గ సభ్యులు,సర్పంచ్‌లు, ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు ,ఎంపీటీసీ, జెడ్పీటీసీలు, గ్రామ పెద్దలు , ఊట్కూర్ మండలంలో నాయకులు సుధాకర్ రెడ్డి ,దొరల కృష్ణయ్య, పోలీస్ హన్మి రెడ్డి ,భూపాల్‌రెడ్డి,ఎస్ హనుమంతు, రా మాంజనేయులు,ఎం ఆంజనేయులు, నిమ్మకాయల శ్రీనివాస్ రాజమూ రయ్య, సప్పటిఆశప్ప ,రమేష్, రాజా గౌడ్ ,హెచ్ నరసింహ, ఆంజనేయులు గౌడ్ ,నాగిరెడ్డి ,దత్తప్ప, అరుణ ,లక్ష్మి, కుసుమ కుమారి,హేమ, కిరణ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి

గట్టు : మండలంలోని మాచర్ల గ్రామంలో గ్రామస్తుల సహకారంతో మాచర్ల గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలోని ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామివారికి అభిషేకం, అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు అన్నదానం చేశారు. సాయంత్రం ఐదు గంటలకు గ్రామస్తులు యువకులు పెద్దలతో శోభాయాత్ర నిర్వహించారు.ఆంజనేయ స్వామి ఆలయం నుంచి గ్రామంలోని వాడవాడ తిరుగుతూయువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో యువకులు , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అన్నదానం

ధరూర్ :హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అడవిలో ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బండ్ల లక్ష్మీదేవి, బండ్ల చంద్రశేఖర్ రెడ్డిల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. దాదాపు 5000 మంది భక్తులకు అన్నదానం చేసినట్లు ఆలయ కమిటీసభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారి కుటుంబసభ్యులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేయడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఇంటింటికీ తెలుగుదేశం

అలంపూర్: ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని గురువారం అలంపూర్ మండల పరిధిలోని బుక్కాపురం, కోనేరు, ఊట్కూరు గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు, కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం నాయకులు టిడిపి అధికారంలో ఉన్నప్పుడు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. టిడిపి చేపట్టిన పథకాలను నేటి ప్రభుత్వంలో అమలు చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆంజనేయులు, మండల అధ్యక్షులు మద్దిలేటి, ముజీఫ్, చంద్రశేఖర్ నాయుడు పాల్గొన్నారు.